క్లుప్తంగా

ఆర్యవైశ్య యూత్ కమిటీ ఎన్నిక


నూతన కమిటీ సభ్యులు

పెద్దశంకరంపేట(మెదక్): పట్టణంలోని ఆర్య వైశ్య సంఘం యూత్ కమిటీని ఆదివారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఆర్యవైభవ న్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా గడ్డం మల్లేషం, ప్రధాన కార్యదర్శిగా సంగమే శ్వర్, కోశాధికారిగా ఆనంద్ కుమార్, ఉపాధ్య క్షులుగా సురేష్, మణికిరన్, కార్యదర్శులుగా శ్రీకాంత్, ప్రమోద్, సహాయ కోశాధికారులుగా వంశీ, అయ్యప్ప, పీఆర్‌ఓలుగా వినీత్, కిషో ర్‌లు ఎన్నికయ్యారు.

వైభవంగా బసవేశ్వరుడి విగ్రహావిష్కరణ


బసవేశ్వరుడి విగ్రహావిష్కరణలో స్థానికులు

అల్లాదుర్గం(మెదక్): మండల పరిధిలోని ముస్లాపూర్‌లో ఆదివారం వీరశైవలింగాయత్ ఆరాధ్య గురువు మహాత్మ బసవేశ్వరుడి విగ్ర హాన్ని వైభవంగా ఆవిష్కరించారు. ఈ మేరకు బసవేశ్వరుడి ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షుడు రాజు అన్నారు. కులమతాలకతీతం గా అన్ని వర్గాల అభివృద్ధికి బసవేశ్వరుడు కృషి చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సమా జం నాయకులు మహేశ్, గౌరప్ప, నాగరాజు, బసంత్‌రావ్, విశ్వేశ్వర్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల సప్తహ భజన


సప్తహ భజన నిర్వహిస్తున్న చిన్నారులు, సీఆర్పీ దేవయ్య

పాపన్నపేట(మెదక్): శ్రావణ మాసాన్ని పుర స్కరించుకొని ఆదివారం కుర్తివాడ హనుమాన్ ఆలయంలో చిన్నారులు సీఆర్పీ దేవయ్యతో కలసి సప్తహ భజన నిర్వహించారు. కొంత మంది భక్తులు విడతలవారీగా వారంరోజుల పాటు నిల్చుని ఏక బిగిన భజన చేస్తుంటారు. ఇందులో భాగంగా ఆదివారం చిన్నారులు సప్తహ భజనలో భక్తిని చాటుకున్నారు.

రోడ్డుపైనే మురుగు..


పర్కిబండలో రోడ్డుపై పారుతున్న మురుగు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని పర్కిబండలోని ప్రధాన రహదారిపైనే మురుగు పారుతోంది. ఇటీవల కురిసిన వర్షా లకు రోడ్డు నీటితో నిండిపోవడంతో పాటు మురుగు సైతం రోడ్డుపైకి చేరింది. దీంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. వర్షాలకు రోడ్డు చెరువును తలపించేలా ఉం దని స్థానికులు వాపోతున్నారు. అంతే కాకుం డా నిత్యం రాకపోకలకు అంతరాయం కలుగు తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికై నా అధికారులు దృష్టి సారించి మురుగు రోడ్డుపై నిల్వకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు మేలు


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్: సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే సునీతారెడ్డి చెప్పారు. ఆదివారం మండలంలోని పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజే శారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అస్వస్థతకు గురై ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న పేదలకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తు న్నట్లు వెల్లడించారు.

వేడుకలు

రామాయంపేట(మెదక్): స్థానిక బీఆర్‌ఎస్ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు ఆదివారం మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి జన్మదిన వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. జితేందర్‌గౌడ్, చంద్రం, సుధాకర్ రెడ్డి, కృష్ణగౌడ్, హస్నొద్దీన్ పాల్గొన్నారు.

ఊర కుంటకు గండి!



వృథాగా పారుతున్న నీళ్లు
- మరమ్మతులు చేపట్టాలని కోరుతున్న రైతులు

ఊర కుంటకు గండి పడి వృథాగా పోతున్న నీళ్లు

రేగోడ్(మెదక్): చెరువులు, కుంటలను పట్టించుకో కపోవడంతో రోజురోజుకూ వాటి పరిస్థితి దయనీ యంగా మారింది. దశాబ్దాల కాలంగా సరైన మరమ్మతు చేపట్టకపోవడంతో భారీ వర్షాలకు లీకే జీలు అవుతున్నాయి. అయితే ఇటీవల ఓ కుంటకు గండి పడినా పట్టించుకోవడం లేదని రైతులు వాపో తున్నారు. మండల కేంద్రంలో ఊర కుంట నిర్మించి చాలా ఏళ్లు అవుతోంది. ఈ కుంట కింద ఆయకట్టు వందల ఎకరాలు ఉంటుందని రైతుల అంచనా వేస్తుండగా.. ప్రతీ వర్షాకాలంలో భారీ వర్షాలకు కుంట నిండితే ఆ నీళ్లతో పొలాలు పండుతు న్నాయి. అయితే చెరువులు, కుంటల పరిస్థితి ఎలా ఉందో ఎప్పటికప్పుడు తెలుసుకుని ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సిన అధికారులు అటువైపుగా వెళ్లడం లేదు. నిధులు మంజూరు చేయించి పూర్తిగా పాడవకముందే మరమ్మతు చేయించాలని రైతులు కోరుతున్నారు. లేని సమక్షంలో కుంటకు ముప్పు వాటిల్లుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుంట కట్టకు కింది భాగంలో గండిపడి నీళ్లు వృథాగా పారుతోందని వాపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపించాం

రేగోడ్‌లోని ఊర కుంట మరమ్మతుకు రూ.14 లక్షలు నిధులు మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరవ్వగానే పనులు చేప డతాం. ఈ నిధులతో మరమ్మతులు చేయిం చి సుమారు 30 ఏళ్ల వరకు కుంట పాడవ కుండా ఉంచేందుకు చర్యలు తీసుకుంటు న్నాం.

– రఘుపతి, నీటిపారుదల శాఖ ఏఈ

బీటీకి నోచుకోని పెద్దమ్మగడ్డ రోడ్డు


బురదమయంగా మారిన తండా రోడ్డు

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని మహ్మద్‌నగర్ పంచాయతీ పరిధిలో ఉన్న పెద్దమ్మగడ్డ ప్రధాన రహదారి బురదమయంగా మారింది. చినుకు పడితే చాలు రోడ్డంతా చిత్తడిగా మారుతోంది. దీం తో కాలినడకన వెళ్లేందుకు గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తం డాకు అంబులెన్స్ సైతం రాలేని పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలో బురదమయంగా మారడంతో రోడ్డుపై ప్రయాణించేందుకు తండావాసులు పడరాని పాట్లు పడుతున్నారు. ఇప్పటికైనా అధి కారులు స్పందించి మట్టిరోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని గిరిజనులు కోరుతున్నారు.

కనులపండువగా బోనాల మహోత్సవం

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని కొంత న్‌పల్లిలో ఆదివారం బోనాల మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ప్రతియేటా శ్రావణమా సంలో బోనాల ఉత్సవాలు నిర్వహించడం ఆనవా యితీగా వస్తుంది. అందులో భాగంగా గ్రామ దేవ తలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బండ్లు, బోనాల ఊరేగింపు చేపట్టారు. వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉం డాలని పూజలు చేపట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. అలాగే గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన జల పందిరి ఊరేగింపు విశేషంగా ఆకట్టుకుంది. ఈ బోనాల మహోత్సవంలో వివిధ పార్టీల నాయ కులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని పోతా రం, కొండాపూర్, కూచారంలలో శ్రావణ మాసం


కూచారంలో బోనాలు నిర్వహిస్తున్న మహిళలు

సందర్భంగా ఆదివారం బోనాల వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక బోనాలు సమర్పించి మొక్కులను చెల్లించు కున్నారు. కాళ్లకల్‌లో బంగారమ్మ దేవాయలంలో అమ్మవార్లకు ఒడిబియ్యం సమర్పించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, పలు గ్రామాలకు చెందిన భక్తులు వనభోజనం చేశారు.

బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన

ఎస్‌ఐ పోచయ్య

రేగోడ్(మెదక్): బాల్య వివాహాలకు బాలికలు దూరంగా ఉండాలని ఎస్‌ఐ పోచయ్య సూచిం చారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో ఆదివారం మేలుకొలుపు పోలీస్ కళాబృందం హెడ్ కాని స్టేబుల్ సురేందర్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు పాటలు, మ్యాజిక్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. సైబర్ నేరా లపై బాలికలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మత్తు పదార్థాలు, రోడ్డు ప్రమాదాలు, బాల్య వివా


మాట్లాడుతున్న ఎస్‌ఐ పోచయ్య

హాలు, ఏయూటీహెచ్ ఆడపిల్లల అక్రమ రవాణా తదితర అంశాలపై సూచనలు చేశారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు.

భారీ వర్షం.. అప్రమత్తత అవసరం


గంగాయిపల్లిలో అలుగు పారుతున్న గంగసముద్రం చెరువు

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంతో పా టు పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం నుంచి మేఘావృతమై ఉండగా సాయంత్రం ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని భారీ వర్షం కురిసింది. దీంతో మూడు రోజులుగా ముసురుకే పరిమితమై ఉండగా.. సాయంత్రం కురిసిన భారీ వర్షం రైతు లకు మేలు చేయనుంది. అయితే ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

3.4 మి.మీల వర్షపాతం నమోదు

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో నాలుగైదు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ మేరకు మండలంలో 3.4మిల్లీమీటర్ల వర్షపాతం నమోదై నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఆదివారం సాయంత్రం మండలంలో కురిసిన వర్షాలకు చెరు వులు, కుంటల్లోకి భారీగా నీరు చేరుతోంది.

అలుగు పారుతున్న చెరువులు

శివ్వంపేట(నర్సాపూర్): గత మూడు రోజుల నుం చి కురుస్తున్న వర్షాలకు మండలంలోని పలు చెరు వులు మత్తడి దూకుతున్నాయి. ఈ మేరకు గంగా యిపల్లిలోని ఇడువుల, గంగ సముద్రం చెరువులు నిండి అలుగు పారుతున్నాయి. కుంటలు, చెరువుల్లో జలకళ సంతరించుకోవడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. చండీ గ్రామ పరిధిలోని చామన్‌చెరువు చిన్న తూములో వృథాగా పారు తున్న అరికట్టాలని రైతులు కోరారు.

మున్నాళ్ల ముచ్చటే..!

నర్సాపూర్: జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలకు ఇటీవల మరమ్మతులు చేపట్టారు. అయితే ఇటీవల కురిసిన వర్షా లకు మళ్లీ గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నర్సాపూర్ మీదుగా ఉన్న జాతీయ రహదా రిపై స్థానిక ఎస్‌బీఐ సమీపంలో గతంలో మిషన్ భగీరథ పథకం పైపులైన్‌కు లీకేజీ ఏర్పడగా మరమ్మత్తులు చేపట్టారు. ఈ మేరకు పట్టణంలోని రోడ్డుతో పాటు జాతీయ రహదారిని తవ్వి పైపులైను లీకేజీకి మరమ్మతులు చేపట్టి గుంతలను పూడ్చారు. అయితే అడపాదడపా మరమ్మతులు చేయడంతో మళ్లీ గుంతలు ఏర్పడడంతో అధి కారులు మొక్కుబడిగా మరమ్మతులు చేశారు. ఇటీ వల కురిసిన వర్షాల మళ్లీ గుంతలు ఏర్పడిందని, దీంతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతు న్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. పైపులైను లీకేజీ మరమ్మతు కోసం రోడ్డును తవ్విన ప్రాంతంలో శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


నర్సాపూర్ ఎస్‌బీఐ సమీపంలో రోడ్డుపై ఏర్పడిన గుంత

వ్యాసరచన పోటీల్లో విద్యార్థినికి అవార్డు


అవార్డు అందుకుంటున్న కృష్ణవేణి పాఠశాల విద్యార్థిని

చేగుంట(తూప్రాన్): లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మం డల కేంద్రానికి చెందిన కృష్ణవేణి పాఠశాల విద్యార్థిని రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ రామకృష్ణన్ తెలి పారు. ఈ మేరకు 'కొత్త ప్రపంచాన్ని నిర్మిం చడంలో విద్యార్థుల పాత్ర'పై లయన్స్ 320డీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో రాష్ట్ర నలుమూ లల నుంచి 330 విద్యార్థులు పాల్గొనగా.. చేగుంట కృష్ణవేణి పాఠశాలకు చెందిన హన్సి మొదటి బహుమతి సాధించింది. ఆదివారం మేడ్చల్ జిల్లా కొంపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఫాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు, జిల్లా గవర్నర్ అమర్‌నాథ్‌ల చేతులమీదుగా విద్యార్థిని అవార్డు అందుకు న్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ అవార్డు రావడంపై డైరెక్టర్లు నాగరాజు, లింగమూర్తి ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే కె.మా ణిక్‌రావు నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు రూ.3.51 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఝరాసం గం మండలానికి చెందిన కమబాపల్లికి చెం దిన విఠబాయికి రూ.30 వేలు, నీలమ్మకు రూ. 60 వేలు, ఎల్గోయికి చెందిన సమీన బేగంకు రూ. 51 వేలు, బుజ్జమ్మకు రూ. 42 వేలు, మాచ్‌నూర్‌కు చెందిన తహేరాబేగం కు రూ.39 వేలు, ఏడాకులపల్లికి చెందిన సూర్య ప్రకాష్‌కు రూ.54 వేలు, చిల్కేపల్లికి చెందిన నగేష్‌కు రూ. 51 వేలు, వనంపల్లికి చెందిన కమలమ్మకు రూ. 24 వేల చెక్కును అందజేశారు.

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని ఆదర్శన గర్ కాలనీలో ఆదివారం పలువురు లబ్ధిదా రులకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.

విద్యార్థులకు మెరుగైన విద్య


విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్డీఓ జయచంద్రారెడ్డి

ఆర్డీఓ జయచంద్రారెడ్డి

మనోహరాబాద్(తూప్రాన్): విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆర్డీఓ జయచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కూచారం శివారులోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజ నం, సామగ్రి, మరుగుదొడ్లు, స్నానపు గదులను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో ఎస్‌ఓ గౌతమి, ఉపాధ్యాయులు తదితరు లున్నారు.

'బహిరంగసభ'ను విజయవంతం చేయండి

సమన్వయ కమిటీ సభ్యుడు పల్లె సంజీవయ్య

టేక్మాల్(మెదక్): వృద్ధులు, దివ్యాంగులు, వితంతు వుల పెన్షన్ల పెంపు కోసం నిర్వహిస్తున్న బహిరంభ సభను విజయవంతం చేయాలని సమన్వయ కమిటీ సభ్యుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె సంజీవయ్య కోరారు. ఆదివారం మండల కేం ద్రంలోని గాంధీభవన్‌లో మాట్లాడారు. ఈ నెల 24న జోగిపేటలో నిర్వహిస్తున్న బహిరంభసభకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వృద్ధులు, వితంతు వులకు రూ. 4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు, ఒంటరి మహిళలకు రూ.4వేలు, కండరాల నరాల క్షీణతతో బాధ పడుతున్న వారికి రూ.15వేల పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు అర్జునయ్య, సీనియర్ నాయకులు కృష్ణ, సంజీవయ్య, కాకతీయ యూనివర్సిటీ నాయకుడు పోచయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు, సాయిలు, సుధా కర్, శేషు, మల్లేశం, సంతోష్, రాజు, మల్లేశం తదిత రులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పల్లె సంజీవయ్య

సన్నాహక సభను విజయవంతం చేద్దాం

అల్లాదుర్గం(మెదక్): జోగిపేటలో ఈనెల 24న నిర్వహించనున్న వృద్ధులు, వికలాంగులు, వితంతు వుల పెన్షన్ల పెంపు కోసం నిర్వహిస్తున్న సన్నాహక సభను విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పల్లె సంజీవయ్య కోరారు. అల్లా దుర్గంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ.. కాం గ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా పెన్షన్లు పెంచాలనే డిమాండ్‌తో వచ్చే నెల 9న హైద రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వ హిస్తున్నట్లు తెలిపారు.

నల్లపోచమ్మదేవి ఆలయానికి పోటెత్తిన భక్తులు


పూజల్లో భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి నల్ల పోచమ్మదేవి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం దేవాద యశాఖ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌స్పెక్టర్, ఆలయ ఇన్‌చార్జి ఈఓ రంగారావ్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శివప్ప, రాజేష్, విఘ్నేష్‌లు నల్లపోచ మ్మదేవికి పంచామృతాలతో అభిషేకం చేసి అమ్మ వారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అమ్మ వారికి బోనాలు తీశారు. అనంతరం ఒడిబియ్యం పోసి కుంకుమార్చనలు చేసి మొక్కులు తీర్చుకు న్నారు. పలువురు భక్తులు అమ్మవారికి తలనీలాలు సమర్పించి వాహనాలకు పూజలు చేయించారు. ఈ మేరకు ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది భక్తులకు ఇబ్బం దులు లేకుండా ఏర్పాట్లు చేశారు.

అధ్వానంగా శేరిపల్లి టూ రైల్వే స్టేషన్ రోడ్డు

చిన్నశంకరంపేట(మెదక్): గత కొంతకాలంగా కురుస్తున్న వర్షాలకు మట్టిరోడ్డుపై పెద్ద పెద్ద గుం తలు ఏర్పడ్డాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడం లేదని నార్సింగి మండ లంలోని శేరిపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరైనప్ప టికి బుష్‌కటింగ్ నిర్వహించాల్సిన కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదు. దీంతో శేరిపల్లి నుంచి మిర్జా పల్లి రైల్వేస్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షానికి గుంతల్లో నీరు చేరడంతో రాత్రి సమయాల్లో ప్రమాదాలు చోటుచేసుకుం టున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ముందుకు సాగని పనులు..

శేరిపల్లి టూ మిర్జాపల్లి రైల్వేస్టేషన్ మధ్యలో ఉన్న మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చేందుకు రూ. కోటి నిధులు మంజూరయ్యాయి. అయితే పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు మధ్యలోనే వది లేశాడు. అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరు తున్నారు.


శేరిపల్లి నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే రోడ్డుపై గుంతలు

లోక కల్యాణార్థం పాదయాత్ర

జహీరాబాద్ టౌన్: వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో లోక కల్యాణార్థం భక్తులు కోహీర్ రాచ న్నస్వామి దేవాలయం వరకు పాదయాత్రగా బయలు దేరారు. ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ ఎం.శివకుమార్ ఆదివారం పట్టణంలో పాద యాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు ఇప్పెపల్లి నర్సింలు, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, బీఆర్‌ఎస్ నాయకులు నామ రవికిరణ తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడు తూ.. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని లోక కల్యాణార్థం గత మూడు సంవత్సరాల నుంచి సమాజ్ ఆధ్వర్యంలో జహీరాబాద్ నుంచి బడం పేట రాచన్న స్వామి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు.


పాదయాత్రలో పాల్గొన్న శివకుమార్ తదితరులు

సృజనాత్మకతతో ప్రాథమిక విద్యకు జీవం

- బోధనోపకరణాలతో మెరుగైన విద్యాబోధన
- పిల్లలు సులభంగా నేర్చుకునేలా డ్రాయింగ్ షీట్లు
- మేళాలో ఆకట్టుకున్న ప్రదర్శనలు

చేగుంట(తూప్రాన్): బోధనోపకరణాలతో విద్యనం దిస్తే ప్రాథమిక స్థాయి విద్యార్థులకు సులువుగా అర్థం కావడంతో పాటు ఎక్కువ రోజులు గుర్తించు కునేలా ఉపయోగపడనుంది. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల్లో బోధనోపక రణాలను ఉపయోగించి విద్యార్థులకు చదువు నేరి ్పంచాలని నిర్ణయించింది. దీంతో మన చుట్టూ పరిసరాల్లో లభించే చిన్న గులకరాళ్లు, చింతగిం జలు, ఆకులతో పాటు డ్రాయింగ్ షీట్లతో తయారు చేసుకున్న అక్షరాలు బోధనోపకరణాలుగా ఉపయో గించుకునే అవకాశం ఏర్పడింది. చిన్న చిన్న లెక్కల కోసం చింతగింజలు, గుళకరాల్లు, ఆకులు, పుష్పా లు వంటివి పరిసరాల విజ్ఞానం, డ్రాయింగ్ షీట్లతో తయారు చేసుకున్న అక్షరాలు ఇంగ్లిష్‌తో పాటు గుణితాలు, ఒత్తులు నేర్పించేందుకు ఉపయోగపడు తున్నాయి. చిన్న పిల్లలకు బట్టీ విధానం తగ్గించి సృ జనాత్మకంగా ప్రాథమిక స్థాయి చదువు నేర్చుకోవ డానికి బోధనోపకరణాలు దోహదపడుతున్నాయి. అయితే, ఉపాధ్యాయుల్లో సైతం బోధనోపకరణాల తయారీకోసం పోటీతత్వం పెంపొందించడానికి ఇటీవల మండల స్థాయి బోధనోపకరణాల మేళా నిర్వహించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తమ ప్రతిభతో కొత్త కొత్త రకాల బోధనోప కరణాలు తయారు చేసి మేళాలో ప్రదర్శించారు. మండల స్థాయి ఉత్తమ ప్రదర్శనకు జిల్లా స్థాయిలో ప్రదర్శించేందుకు అవకాశం కల్పించారు. బోధనోప కరణ సామగ్రితో చిన్న పిల్లలకు ఆటపాటలతో సులభతరంగా బోధించవచ్చని పలు పాఠశాలల ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.


మేళాలో బోధనోపకరణాలతో గుణింతాలను ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయుడు సిద్దిరాములు


గుణింతాల బోధనోపకరణం

పిల్లలకు అర్థమయ్యేలా..



బోధన అభ్యసన సామగ్రితో ప్రాథ మిక పాఠశాల విద్యార్థులకు సుల భంగా పాఠాలను బోధించవచ్చు. పిల్లలు సైతం ఎక్కువ రోజులు పాఠాలకు సంబంధించిన అంశాలను గుర్తించుకునేం దుకు అవకాశం ఉంది. తెలుగు, గణితం, ఇంగ్లిష్, పరిసరాల విజ్ఞానంతో అన్ని పాఠాలను బోధన అభ్యసన సామగ్రితో బోధించేందుకు ఉపాధ్యాయులకు తక్కువ శ్రమ తీసుకునే అవకాశం ఉంది.

– నీరజ, ఎంఈఓ, చేగుంట